క్లుప్తంగా

ఎమ్మెల్యే కొడాలి నాని క్రిస్మస్ శుభాకాంక్షలు



గుడివాడ టౌన్: క్రైస్తవ సోదరులకు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభువైన ఏసు క్రీస్తు దీవెనలు నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఉండాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

అందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు



పామర్రు: నియోజకవర్గంలోని క్రైస్తవులు అందరికీ పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండగను అందరూ సుఖ సంతోషాలతో ఆనందాలతో జరుపుకోవాలని కోరారు. ఏసు క్రీస్తు దయ అందరిపై ఉండాలని, అందరికీ శాంతిని చేకూర్చాలని పేర్కొన్నారు.

బీజామృతంతో విత్తనశుద్ధి చేస్తే మేలు



మండవల్లి: మండలంలోని అల్లినగరంలో ఆదివారం సీఆర్పీ గౌతమ్ కుమార్ పర్యవేక్షణలో బీజామృతంతో విత్తనశుద్ధి కార్యక్రమం నిర్వహించారు. సీఆర్పీ తన పొలంలో మినుము ప్రధాన పంటగా, అంతర పంటలుగా కూరగాయల విత్తనాలు బీజామృతంతో విత్తనశుద్ధి చేశారు. ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ బీజామృతంతో విత్తశుద్ధి చేయడం వలన ఉపయోగాలు వివరించారు. అంతర పంటలు వేయడం వలన తెగుళ్ల చీడ పీడల నివారణకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నాగవిజయ, ఐసీఆర్పీ నాగవాణి, రైతులు పాల్గొన్నారు.

సామూహిక హనుమత్ వ్రతాలు



గుడ్లవల్లేరు: కొండాలమ్మ అమ్మవారి దేవస్థాన దత్తత ఆలయం రెడ్డిపాలెం శ్రీ అభయాంజనేయ స్వామివారి ఆలయంలో సామూహిక హనుమత్ వ్రతాలను ఆదివారం వేద పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ చేపట్టారు. భక్తులు ఈ వ్రతాల్లో వందల సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు తమలపాకు పూజను నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు.

200 క్రిస్మస్ కేకుల పంపిణీ



గుడివాడరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆర్థిక సహకారంతో మండలంలోని చర్చిలకు 200 కేక్‌లను ఎంపీపీ గద్దె పుష్పరాణి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ఆర్థిక సహకారంతో మండలంలోని అన్ని చర్చిలకు క్రిస్మస్ కేక్‌లను అందజేశామన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గద్దె వెంకట రామాంజనేయులు (రాము), సర్పంచ్ కలతోటి థామస్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పాస్టర్లకు క్రిస్మస్ కానుకల పంపిణీ

పామర్రు: స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గంలోని పాస్టర్లకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. వీటిని గ్రామంలోని పలు చర్చిలలోని పాస్టర్లకు ఆదివారం అందజేశారు. గ్రామ ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి అధ్వర్యంలో పామర్రు గ్రామంలో ఈ కానుకలను ఆదివారం అందజేశారు. పార్టీ నాయకులు శివారెడ్డి, మధురెడ్డి, సురేష్‌రెడ్డి, ఎన్.సాంబిరెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పామర్రులో పాస్టర్లకు కానుకలను పంపిణీ చేస్తున్న ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వరరెడ్డి

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు



విద్యుత్ దీపాలతో అలంకరించిన కొరగుంటపాలెం ఇమ్మానియేలు ప్రార్థనా మందిరం

గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో చర్చిలు ముస్తాబయ్యాయి. సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులు చర్చిలను అత్యంత సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో, గృహాలపై రంగు, రంగుల స్టార్లను ఏర్పాటు చేశారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. బంధుమిత్రుల రాకతో పండగ సందడి నెలకొంది. –గుడివాడ టౌన్/ముదినేపల్లి రూరల్/తోట్లవల్లూరు



తోట్లవల్లూరులో కళకళలాడుతున్న ఆర్‌సీఎం చర్చి



గుడివాడ బేతపోలు లోని గుడ్‌మెన్ మెమోరియల్ దేవాలయం



తోట్లవల్లూరులో విద్యుద్దీప కాంతుల్లో సీబీఎం చర్చి



గుడివాడ ఏలూరు రోడ్‌లోని ఆర్‌సీఎం చర్చి



గుడివాడ రైలుపేటలోని సీఎస్ఐ క్రీస్తు దేవాలయం



గుడివాడలో విద్యుత్ దీపాల వెలుగులో ఈఎఫ్‌జీఎం చర్చి

కొండాలమ్మ దీవెనలు అందరికి ఉండాలి

క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని

గుడివాడ టౌన్: గుడ్లవల్లేరు మండలం వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికి మెండుగా ఉండాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నా రు. ఆదివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన నివాసంలో దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయ న ఆవిష్కరించారు. తొలుత అర్చకులు నానీని వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నానీ మాట్లాడుతూ కొండాలమ్మ ఆశీస్సులు ఉన్న ప్రతి ఒక్కరి కోరికలు తీరతాయని, విజయాలు సాధిస్తారని నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కానూరి సురేష్, కమిటీ చైర్మన్ శేషం గోపి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకుడు పాలేటి చంటి, దేవస్థాన పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని, తదితరులు

కొండాలమ్మకు మొక్కుబడుల చెల్లింపు

గుడ్లవల్లేరు: స్థానిక శ్రీ కొండాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులను చెల్లించుకునేందుకు ఆలయంలో క్యూలైనుల్లో భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లను సమర్పించారు. భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి ఏర్పాట్లు చేశారు.

క్రీస్తు చూపిన బాటలో పయనించాలి

ఎమ్మెల్యే డీఎన్నార్

మండవల్లి: క్రీస్తు చూపిన బాటలో పయనించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చావలిపాడు ఆర్సీఎం చర్చిలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ఏసు బోధించిన ప్రేమ, కరుణ, జాలి, దయ, కృప సర్వ మానవాళికి ఆచరణీయమని అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ తలారి ధనలక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యుడు దత్తాడ నరశింహారావు, చావలిపాడు శ్రీను, పాస్టర్లు ముసునూరి శ్రీను, దత్తాడ సుబ్బారావు, చుక్కన్న, ఆంజనేయులు, జాన్, జోగయ్య, దైవజనులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



చావలిపాడు సెమీ క్రిస్మస్ వేడుకలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

అరటి గెలల పంపిణీ

ముదినేపల్లి రూరల్: మండలంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) మండలంలోని అన్ని ప్రార్థనా మందిరాలకు అరటిపండ్ల గెలలను ఆదివారం సాయంత్రం పంపిణీ చేశారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



పామర్రు: స్థానిక విజయవాడ రోడ్డులో బుచ్చమ్మ ఆశ్రమంలోని హనుమాన్ ఉపాలయంలో హనుమాన్ వ్రతం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహ వచన, పంచామృత అభిషేకములు అనంతరం శత సహస్ర నామాలతో విశేష పూజలు చేసి స్వామిని అలంకరించారు. సహస్ర కదలీఫలాలతో, స్వామిని సహస్రనామార్చన కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. ఆలయంలో పూజలను ఆలయ అర్చకులు శ్రీమన్‌నారాయణాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వామికి నీరాజన మంత్రపుష్పాలను ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. స్థానిక వల్మీకేశ్వరీ అమ్మవారి ఆలయంలో హనుమ ఉపాలయంలో స్వామికి విశేషంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు బొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి సుశీల దంపతుల ఆధ్వర్యంలో పూజాధికాలను చేశారు.

ఎమ్మెల్యే పరామర్శ



కలిదిండి: ఇటీవల కాలి గాయం కారణంగా బాధపడుతున్న కలిదిండి ఎంపీటీసీ నీలి సుమన్‌ను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ వెంట పీసీసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, ఎంపీటీసీ షిఫాయతుల్లా, మాజీ ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, నీలపాల వెంకటేశ్వరరావు, వాణిజ్య విభాగ అధ్యక్షుడు వురా శ్రీధర్, పాతాళ భోగేశ్వర స్వామి ధర్మకర్త చిట్టూరి బుజ్జి, వాక్ బోర్డ్ సభ్యులు చాన్ బాషా, సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, మసిముక్కల వెంకటేశ్వరరావు, పాము రవి కుమార్ ఉన్నారు.

వంగవీటి విగ్రహావిష్కరణ

ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: వంగవీటి మోహనరంగా కేవలం ఒక వర్గానికే చెందిన వాడు కాదని, అన్ని వర్గాలూ ఆదరించే నాయకుడని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. మండలంలోని సానారుద్రవరంలో ఆదివారం వంగవీటి రాధాకృష్ణతో కలిసి ఎమ్మెల్యే డీఎన్నార్, వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ సభ్యుడు కమ్మిలి విఠల్ రావు, ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారులు వినయ్‌కుమార్, శ్యామ్ ఫణి కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లాని పార్థసారథి, నున్న రామచంద్రరావు, నున్న కృష్ణబాబు, కలిదిండి పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, నీలపాల భోగేశ్వరరావు, విన్నకోట సుబ్బారావు, మట్లపూడి పెద్దబ్బాయి, గుడివాడ ఫణి కుమార్, చిట్టూరి బుజ్జి, పోతురాజుల లక్ష్మణరావు, జంగం రామకృష్ణ, గంధం బుల్లి వెంకన్న, గంధం భాను, గంధం చిరంజీవి, తమనాల వాసు, గంధం తాతయ్య, విన్నకోట రామకృష్ణ, కోట భోగేశ్వరరావు, వడ్లాని సుబ్బయ్య, మారుబోయిన కన్నయ్య, తాతయ్య, పుల్లయ్య, విన్నకోట నాగరాజు, గంధం సోమయ్య నాయుడు, మారుబోయిన గంగరాజు, సలాది శివ, రంగా అభిమానులు పాల్గొన్నారు.



వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

మొవ్వ: ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి విద్యను అభ్యసించి ఉన్నతులుగా ఎదిగి చదుకున్న పాఠశాలకు, పుట్టిన ఊరుకి మంచి పేరు తీసుకు రావాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సూచించారు. శనివారం రాత్రి మొవ్వ గ్రామంలోని మొవ్వ లైఫ్ గ్రౌండ్స్ ప్రాంగణంలో జరిగిన ఇమ్మానియేల్ మిషన్ పాఠశాల 26వ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యుడు, పాస్టర్ వేమూరిపరిశుద్ధరాజు పర్యవేక్షణలో జరిగిన ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసి కేక్ కటింగ్ చేశారు. ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, పాస్టర్ పిలిప్, దైవ సందేశకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

కలిదిండి: ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో నడవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి మిలటరీ కాలనీలో శనివారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలో ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్‌ను కట్ చేసి, నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఏఎంసీ సభ్యులు నీలపాల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, వాక్ బోర్డ్ అధ్యక్షుడు చాంద్ బాషా, పాతాళ భోగేశ్వరస్వామి ధర్మకర్త చిట్టూరి బుజ్జి, పాస్టర్స్ కే షేము, దైవజనులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

యువత ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలి

గుడివాడ టౌన్: యువత స్వయం ఉపాధిపట్ల ఆసక్తి చూపాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. స్థానిక నీలామహల్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ జీషన్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ యువత వ్యాపారాలవైపు దృష్టి మళ్లించి, ఆర్థికంగా స్థిరపడుతూ ఇతరులకు ఉపాధి కల్పించాలని సూచించారు. స్వయం ఉపాధి రంగం వైపు దృష్టి సారించాలని యువతను ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగ పట్టణ అధ్యక్షుడు లోయ రాజేష్, వైఎస్సార్ సీపీ నాయకులు ఎంవీ నారాయణరెడ్డి, మాదాసు వెంకటలక్ష్మీకుమారి, తదితరులు పాల్గొన్నారు.



హోటల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

కొండముచ్చుల దాడిలో మహిళకు గాయాలు

పామర్రు: గ్రామంలో కొండముచ్చులు విపరీతంగా పెరిగిపోయి ప్రజలపై దాడులకు తెగబడుతున్నాయి. గ్రామంలోని యలమర్రు రోడ్డులో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయిని కొలిమెర్ల సుబ్బాయమ్మ నివసిస్తోంది. ఆమె ఆదివారం వంట గిన్నెలను శుభ్రం చేసుకుంటుండగా కొండముచ్చుల గుంపు ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేయగా వాటిని అదిలించింది. దీంతో ఒక కొండముచ్చు సుబ్బాయమ్మ కాలును కొరికింది. ఆమె కేకలకు చుట్టుపక్కలవారు వచ్చి అదిలించడంతో కొండముచ్చులు పారిపోయాయి. గాయపడిన సుబ్బాయమ్మకు స్థానిక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేస్తున్నారు. గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్న కొండముచ్చుల సమస్యను పంచాయతీ అధికారులు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయం

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి షష్ఠి కల్యాణ మహోత్సవాలు ఈనెల 17 నుంచి అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. స్వామివారి పుట్టలో పాలుపోసేందుకు, దర్శించుకునేందుకు క్యూలైన్లలో అధిక సమయం వేచిఉండాల్సి వచ్చింది. పాలపొంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారుచేసి స్వామికి సమర్పించారు. నాగబంధాల వద్ద పూజలు చేసేందుకు పోటీపడ్డారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు ప్రసాదాల కౌంటర్లను ఏర్పాటుచేశారు. ఆలయ మాజీ చైర్మన్ శొంఠినాగరాజు దంపతులు స్వామిని దర్శించుకోగా సహాయ కమిషనర్ నేలసంధ్య, ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి చిత్రపటంతో సత్కరించారు.



సుబ్రహ్మణ్యహవనం నిర్వహిస్తున్న అర్చకులు

సుబ్రహ్మణ్య హవనం..

ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఆవరణలో సుబ్రహ్మణ్య హవనాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేదికపై ఉంచి ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో సహాయ కమిషనర్ పూజలు నిర్వహించి హవనాన్ని ప్రారంభించారు. ఈ హవనంలో రూ.1516 వంతున రుసుము చెల్లించి అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల పంపిణీ

గుడివాడ టౌన్: వైఎస్సార్ సీపీ గుడివాడ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్లు, కో-కన్వీనర్ల సమావేశం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) నివాసంలో ఆదివారం జరిగింది. తొలుత సోషల్ మీడియా ప్రతినిధులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నానీ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజల్లోకి చొచ్చుకుపోయేలా మీడియా ప్రతినిధులు పని చేయాలన్నారు. స్వార్థ ప్రయోజనాలే పరమావధిగా దుష్టచతుష్టయం సోషల్ మీడియా పనిచేస్తున్న నేపథ్యంలో వాటి విష ప్రచారాలను ఖండిస్తూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోరారు. కృష్ణాజిల్లా కో-ఆర్డినేటర్ తోట రాజేష్, నియోజకవర్గ కన్వీనర్ కర్రె చిన్నా, కో-కన్వీనర్ రవి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, పాలేటి చంటి, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, హారిక తదితరులు పాల్గొన్నారు.



సోషల్ మీడియా కన్వీనర్లతో ఎమ్మెల్యే కొడాలి నాని

నేటి నుంచి అక్షింతల పంపిణీ

నిమ్మకూరు(పామర్రు): అయోధ్యలోని శ్రీరామచంద్ర స్వామివారి పూజా అక్షింతలు, చిత్రాలు భక్తులకు ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టరు బూరగడ్డ శ్రీనాథ్ అన్నారు. నిమ్మకూరు గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం శ్రీరాముని అక్షింతలు, ఫొటోలు తీసుకువచ్చామన్నారు. ఆయన మాట్లాడుతూ అక్షింతలు కలిపిన ప్యాకెట్‌లను సోమవారం ఉదయం 9గంటలకు నిమ్మకూరు ఆలయంలో భక్తులకు అందజేస్తామని తెలిపారు. విశ్వ హిందూ పరిషత్ పామర్రు మండల శాఖ ప్రముఖ్ అరిగల బాలుడు, ప్రతినిధులు ఆళ్ల రామిరెడ్డి, పీఎంఎస్ ప్రసాద్, వంక భవాని, పువ్వాడ శ్రీనివాసరావు, హేమంత్‌రెడ్డి, భాను, ఎం.వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు, ఎస్.త్రివిక్రమరావు, చిన్నం ఆదినారాయణ, పీ వెంకట నారాయణ జేజిబాబు తదితరులు పాల్గొన్నారు.



నిమ్మకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో అక్షింతలు

ఘనంగా లక్ష తులసి పూజ



పామర్రు: ఉయ్యూరు మండలం శాయిపురంలోని శ్రీదేవి భూదేవి సమేత స్వయం భూ కల్యాణ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి ఆలయంలో స్వామికి ఆదివారం లక్ష తులసీ దళ పూజను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి వార్లకు విశేషంగా అభిషేకాలను చేశారు. నవ రసాలతో స్నపనలు చేశారు. 25 మంది రుత్విక్కులతో ఆలయంలో స్వామికి లక్ష తులసీ దళాలతో విశేషంగా లక్ష తులసీ పూజలను చేశారు. శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. పూజలను రొంపిచర్ల సాయి ఆధ్వర్యంలో నిర్వహించామని ఆలయ అర్చకులు వేదాంతం శ్రీధరాచార్యులు తెలిపారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.

ప్రత్యేక ప్రార్థనలు

కైకలూరు: ప్రభు ఏసు జన్మదిన సందర్భంగా గ్రామాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది. ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు చర్చిల వద్ద విద్యుత్ అలంకరణలు ఆకట్టుకున్నాయి. పలు చర్చిల నుంచి యువకులు, చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలో ఆకట్టుకున్నారు. నజరేతుడికి జయము.. జయము అంటూ ర్యాలీలు చేశారు. పండ్లు, స్వీట్లు, పూలు, ఫ్యాన్సీ దుకాణాలు కిటకిటలాడాయి.